# శ్రీ మన్నారు దేవుని...

## హేమాబ్జ నాయికా స్వయంవరము-పరిశీలన





సరస్వతీ దేవి, రాళ్ళపల్లి

# హేమాబ్జనాయికా స్వయంవరము

## తొలిపలుకు

తెలుగు సాహిత్య చరిత్రలో నాయకరాజుల యుగానికి ప్రత్యేకమైన విశిష్టత ఉంది.ఈ యుగంలో ప్రముఖ సాహిత్య ప్రక్రియ యక్షగానం. ఇది దేశీ కవితా శాఖలన్నిటిలోకి ప్రధానమైంది. సాహిత్య పరిణామ చరిత్రను సమీక్షించాలన్నా, ఆంధ్ర ఛందస్సుల స్వరూపాన్ని పరిశీలించాలన్నా యక్షగానాన్ని అధ్యయనం చేయాలి. దక్షిణాంధ్ర యుగంలో వచ్చిన ఒక యక్షగానాన్ని తీసుకుని సమగ్రంగా పరిశీలించాలనే ఉద్దేశ్యంతో నేను మన్నారుదేవుని 'హేమాబ్జనాయికాస్వయంవరంకూ పరిశోధించగలిగాను.ఈ పరిశోధనకు సంబంధించిన యక్షగానం తంజావూరు సరస్వతీ మహల్ గ్రంథాలయం లో పొందుపరచబడింది. పరిష్కర్త వితలదేవుని సుందరశర్మ గారు (పరిష్కరణ : **16 - 07 - 1956** ). నా పరిశోధనను నాలుగు అంశాలుగా విభజించుకున్నాను. ప్రథమఅధ్యాయంలో 'హేమాబ్జనాయికాస్వయంవరము' కర్త అయిన మన్నారు దేవుని జీవితం, చారిత్రక నేపథ్యాన్ని చర్చించాను.ద్వితీయ అధ్యాయం లో తంజావూరు నాయకరాజుల కాలం నాటి యక్షగానాలను సంక్షిప్తంగా పరిచయం చేస్తూ మన్నారుదేవుని యక్షగాన స్థానాన్ని గురించి చర్చించాను.తృతియ అధాయంలో 'హేమాబ్జనాయికాస్వయంవరము' ఇతివృత్తాన్ని పరిచయం చేసి, నాటక స్వరూపం, రసం, సంగీతానికి సంబంధించిన మార్గ దేశీ కవితాంశాలను, భాషా విశేషాలను చర్చించాను.చతుర్థ అధ్యాయములో హేమాబ్జనాయికాస్వయంవరాన్ని యక్షగాన లక్షణాలతో సమన్వయపరచి, ఈ యక్షగానంలో ఉన్న అచారాలు వేడుకలు, అలంకరణ,సామాజికాశాలను పరిశోధించాను.ముగింపులో నాలుగు అధ్యాయాల పిండితార్థాన్ని పొందుపరిచాను.

సరస్వతీ దేవి, రాళ్ళపల్లీ